14కు చేరిన డివిజన్లు

కొత్తగా కూకట్‌పల్లిలో 5, మూసాపేటలో 4 ఏర్పాటు

కూకట్‌పల్లి/కేపీహెచ్‌పీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఎక్కువ వార్డులు పెరిగిన నియోజకవర్గాల్లో కూకట్‌పల్లి ఒకటిగా చెప్పవచ్చు. ఇక్కడ 8 డివిజన్లు ఉండగా.. కొత్తగా మరో 6 డివిజన్లు పెరిగాయి. దాంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో మొత్తం డివిజన్ల సంఖ్య 14 చేరింది. ప్రతివార్డుకు ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ సరిహద్దులను జతపరుస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.

జంటసర్కిళ్ల పరిధిలో..

జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలో కొత్తగా 9 డివిజన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జంటసర్కిళ్ల పరిధిలో ఇప్పటికే 11 డివిజన్లు(వార్డు) ఉండగా,



కొత్త వార్డులతో కలిపి 20కి చేరాయి.

- కూకట్‌పల్లి సర్కిల్‌లో 2016 నుంచి ఇప్పటివరకు 6, మూసాపేట సర్కిల్‌లో 5 డివిజన్లు ఉన్నాయి. తాజాగా, కూకట్‌పల్లి సర్కిల్‌లో భాగ్యనగర్ కాలనీ, శంషీగూడ, కమలా ప్రసన్ననగర్, ప్రశాంత్‌నగర్, హస్మత్‌పేట డివిజన్లు వచ్చాయి.

మూసాపేటలో..

వసంతనగర్, కైత్లాపూర్, గాయత్రినగర్, మోతీనగర్ డివిజన్లు వచ్చాయి. కాగా, జంట సర్కిళ్ల పరిధిలో గతంలో ఉన్న డివిజన్ల పేర్లను కొనసాగిస్తూ ఆయా ప్రాంతాల్లో ఉన్న ముఖ్యమైన కాలనీలను పరిగణనలోకి తీసుకొని కొత్త డివిజన్లను ఏర్పాటు చేశారు.

తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాదే

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ కొనియాడారు. సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో..

ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు నాయినేని చంద్రకాంత్‌రావు అన్నారు. సోనియాగాంధీ జన్మదిన వేడుకలను డివిజన్ పరిధిలోని రిక్షాపులర్స్‌కాలనీలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఆయన కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, భాస్కర్, పర్శరాములు, చందుసాగర్, రమేష్, రాములు, శివసాగర్, మోజేష్, దుర్గారావు, యూసఫ్, యాదగిరి, రాజు రవీందర్, చందు, రాధాభాయ్, లక్ష్మి, భారతమ్మ, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

- కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మంగళవారం తన కార్యాలయంలో నాయకులతో కలిసి కేకు కట్ చేశారు.



కమ్యూనిటీ హాల్‌ను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రకాంతారావు

కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి

కాంగ్రెస్ నాయకుడు చంద్రకాంతారావు

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రకాంతారావు అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు వివేకానందనగర్ డివిజన్ ఆర్పీ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. కమ్యూనిటీ హాల్‌లో కనీస వసతులు లేకపోవడం, భవనం దెబ్బతినడం, శుభ్రత లోపించడం వంటి సమస్యలను కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కమ్యూనిటీహాల్ పరిస్థితిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కవితకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి: జాగృతి నేతలు

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాగృతి అధ్యక్షురాలు కవితపై తప్పుడు ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తక్షణమే క్షమాపణలు చెప్పాలని, లేకుంటే ఆయనపై భౌతిక దాడులకు సైతం వెనుకాడబోమని జాగృతి నేతలు హెచ్చరించారు. మంగళవారం కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారిలు మాట్లాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కృష్ణారావు ఒక్క వంద పడకల ఆస్పత్రిని తీసుకురాలేకపోయాడని ఎద్దేవా చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్‌సింగ్

సాధారణ కార్యకర్త స్థాయి నుంచి వందల కోట్లకు అధిపతివి ఎట్లా అయ్యావో చెప్పాలన్నారు. చెరువులు, భూములు కబ్జా చేసిన కృష్ణారావుకు కవిత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూకట్‌పల్లిలో ఎలా గెలుస్తావో చూస్తామని హెచ్చరించారు. సమావేశంలో జాగృతి అధికార ప్రతినిధి శ్రీధర్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, బీసీ నాయకుడు మారయ్య, మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, లలితయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో మాజీ కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ అంజనేయనగర్‌లో మంగళవారం మాజీ కార్పొరేటర్ బాబురావు పర్యటించారు. కాలనీలో పార్కు పక్కన నూతనంగా వేసిన రోడ్డును ఆయన పరిశీలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బాబురావు ప్రజలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అంజిగౌడ్, శ్రీనివాస్, కాంట్రాక్టర్ నరసింహచారి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

మద్యం ప్రియుల నుంచి విముక్తి కల్పించండి

కేపీహెచ్‌బీలోని ఎంఐజీ కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చూస్తానని ఎమ్మెల్యే వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో జనగాం సురేష్‌రెడ్డి, మురళి, మహేష్‌చౌదరి, బాలసాయి, ఆర్టీసీ శంకర్‌రావు, రవి, సతీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కుమారి, రేణుక, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



\- హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి)

చెరువులు, కుంటల్లో దోమల మందు పిచికారీ

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలో ఉన్న చెరువులు, కుంటల్లో మంగళవారం ఎంటమాలజీ సిబ్బంది దోమల నివారణ మందు స్ప్రే చేశారు. కూకట్‌పల్లి సర్కిల్ ఉప కమిషనర్ ఆదేశాల మేరకు అంబిర్‌చెరువు, నిజాంపేట కిందికుంట, అలీతలాబ్ చెరువులో దోమల లార్వ నివారణ మందు, ఎంఎల్‌ఓ ఆయిల్ స్ప్రే చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చెరువులో దోమల మందు పిచికారీ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది



పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం పారిశుధ్య కార్మికులకు సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి కార్యవర్గ సభ్యుడు కృష్ణ, నాయకులు మనోచారి, యాదయ్య, పొన్నకంటి, దస్తగిరి, మూర్తి, ప్రసాద్, ఉమారాణి, అనిత, ప్రశాంతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఫీజుల దోపిడీని అరికట్టండి

చీఫ్ సెక్రటరీ, ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు విద్యార్థుల వినతి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ పరీక్షల విభాగంలో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాహుల్, దిలీప్ మాట్లాడుతూ, డబ్బులిస్తేనే గ్రేస్ మార్కులు, సబ్జెక్టులు మినహాయింపు పత్రాలను ప్రాసెస్ చేస్తామంటూ పరీక్షల విభాగం డైరెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. గతంలో ఉచితంగా ఇచ్చే సేవలకు తాజాగా దరఖాస్తు ప్రాసెసింగ్ పేరిట విద్యార్థుల నుంచి రూ.2వేలు వసూలు చేయడాన్ని తప్పుపట్టారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరింపచేసేలా జేఎన్‌టీయూ అధికారులకు తగిన ఆదేశాలివ్వాలని సీఎస్‌కు ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. గతంలో సెమిస్టర్‌కు పరీక్ష ఫీజు రూ.765 ఉండగా, తాజాగా రూ.1,500లకు పెంచడం సరికాదన్నారు. ఫీజుల దోపిడీకి బాధ్యులైన అధికారులపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

గంజాయి విక్రేత అరెస్ట్

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సులభంగా డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయాన్ని వృత్తిగా ఎంచుకున్న ఓ యువకుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ లింగం తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్ రాజీవ్‌గృహకల్ప కాలనీలో నివాసముంటున్న మొహమ్మద్ ఆరీఫ్(20) మొబైల్ షాప్‌లో పనిచేస్తూ కేపీహెచ్‌బీ కాలనీలోని బాలాజీ హాస్టల్‌లో ఉంటున్నాడు. జీతం డబ్బులు సరిపోక సులభంగా డబ్బులు సంపాదించేందుకు మహారాష్ట్రకు చెందిన పుష్ప అనే యువతి వద్ద నుంచి గంజాయి కొని హైదరాబాద్‌లో ఎక్కువ రేటుకు అమ్మాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం మహారాష్ట్ర నుంచి 1200గ్రాముల గంజాయి కొని తీసుకొచ్చాడు. మంగళవారం విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ఆరీఫ్ ఉంటున్న హాస్టల్‌కు వెళ్లి తనిఖీలు చేయగా 1,063 గ్రాముల గంజాయి లభ్యమైంది. ఆరీఫ్‌ను అదుపులోకి తీసుకోవడంతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.



ఆరీఫ్

పెరిగిన డివిజన్లు.. మారిన సరిహద్దులు

● శేరిలింగంపల్లిలో డివిజన్ల పునర్విభజన పూర్తి

రాయదుర్గం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డివిజన్లను పెంచుతూ మంగళవారం జాబితా విడుదల చేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డివిజన్ల రెట్టింపయ్యాయి. గతంలో పది డివిజన్లు ఉండగా అది 19కి చేరింది.

గచ్చిబౌలి (225): సౌత్‌సైడ్ వినోబా- కాకతీయనగర్ రోడ్డు, జేఎంఆర్ వైట్ లోటస్, టింబర్‌లేక్ కాలనీ, చిత్రపురికాలనీ, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, నానక్‌రాంగూడ గ్రామం, ఐఎస్‌బీ రోడ్డు వరకు, వెస్ట్‌సైడ్ - విప్రో సర్కిల్ రోడ్డు, మైహోం విహంగరోడ్, గచ్చిబౌలి స్టేడియం వరకు, నార్త్‌సైడ్ - గచ్చిబౌలి స్టేడియం, పాతముంబయి రోడ్, ఖాజాగూడ జంక్షన్, మల్కం చెరువు దర్గారోడ్, కాకతీయనగర్ వరకు.

నల్లగండ్ల (226) : ఈస్ట్ సైడ్- గచ్చిబౌలి స్టేడియం, అలయ్‌బలై చౌరస్తా, ఐఎస్‌బీ, మైహోం విహంగ రోడ్, నానక్‌రాంగూడ 33/11కేవీ సబ్‌స్టేషన్, సౌత్‌సైడ్: నానక్‌రాంగూడ 33/11కేవీ సబ్‌స్టేషన్, గోపన్‌పల్లి గ్రామం, హెచ్‌సీయూ రోడ్, గచ్చిబౌలి స్టేడియం గేటు వరకు.

శేరిలింగంపల్లి(227): ఈస్ట్- మదీనగూడ, చందానగర్ రైల్వే ట్రాక్, ఓల్డ్‌ముంబాయ్ రహదారి, సౌత్‌సైడ్: ఓల్డ్‌ముంబాయ్ రోడ్, నల్లగండ్ల ఫ్లైఓవర్, లింగంపల్లి రైల్వేస్టేషన్ రోడ్, న్యూ ఎంఐజీరోడ్, ఎంఐజీ రోడ్ దుర్గాటెంపుల్, వెస్ట్‌సైడ్-బీహెచ్‌ఈఎల్, ఎంఐజీ రోడ్, సౌభాగ్య నిలయం, లింగంపల్లి రైల్వేస్టేషన్, నల్లగండ్లరోడ్, లింగంపల్లి, నార్త్‌సైడ్- లింగంపల్లిరోడ్, రైల్వేస్టేషన్, మదీనగూడ.

మసీద్‌బండ(228): ఈస్ట్‌సైడ్- హఫీజ్‌పేట, రైల్వేట్రాక్, కెఎంఆర్ ఎస్టేట్, బొటానికల్ గార్డెన్ రోడ్, క్యామ్‌లెట్ లేఔట్, సౌత్‌సైడ్- బొటానికల్ గార్డెన్ రోడ్, మసీద్‌బండ మెయిన్‌రోడ్, హెచ్‌సీయూ బస్సుడిపో, సబ్‌స్టేషన్, వెస్ట్‌సైడ్- హెచ్‌సీయూ బస్‌డిపో, సబ్‌స్టేషన్, ఓల్డ్‌ముంబాయ్ హైవే, క్యాడియర్ లేక్, రైల్వే ట్రాక్, నార్త్‌సైడ్- రైల్వేట్రాక్, హఫీజ్‌పేట గ్రామం.

శ్రీరామ్‌నగర్ (229): ఈస్ట్‌సైడ్- ఆదిత్యహైట్స్ గచ్చిబౌలి-మియాపూర్ రోడ్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, గచ్చిబౌలి జంక్షన్. సౌత్‌సైడ్: గచ్చిబౌలి జంక్షన్, ఓల్డ్‌ముంబాయ్ రహదారి, హెచ్‌సీయూ బస్ డిపో. నార్త్‌సైడ్: హెచ్‌సీయూ బస్సు డిపో, మసీద్‌బండ, బొటానికల్ గార్డెన్, ఆదిత్యహైట్స్

అంజయ్యనగర్ (230): ఈస్ట్‌సైడ్- శిల్పకళావేదిక, హైటెక్‌సిటీ జంక్షన్, ఐకియా, బయోడైవర్సిటీ పార్కుజంక్షన్. సౌత్‌సైడ్- బయోడైవర్సిటీ పార్కు, ఓల్డ్‌ముంబాయ్ హైవే, గచ్చిబౌలి జంక్షన్, మహరాజ్‌హోటల్. వెస్ట్‌సైడ్-గచ్చిబౌలి జంక్షన్, అంజయ్యనగర్ కొత్తగూడ ఎక్స్‌రోడ్. నార్త్‌సైడ్- కొత్తగూడ, శిల్పకళావేదిక, హైటెక్‌సిటీ జంక్షన్.



హైటెక్‌సిటీ(231): ఈస్ట్‌సైడ్- దస్‌పలావ్‌హోటల్, స్టేట్‌ఆర్ట్‌గ్యాలరీ, ఇండియన్ ఇమ్యూమనాజికల్ లిమిటెడ్. దుర్గంచెరువు, విస్పర్‌వ్యాలీ, ఓయాసిస్‌స్కూల్. సౌత్‌సైడ్-ఓయాసిస్ స్కూల్, షేక్‌పేట్, బయోడైవర్సిటీ పార్కు. వెస్ట్‌సైడ్- బయోడైవర్సిటీ పార్కు. హైటెక్‌సిటీ మెయిన్‌రోడ్, మైండ్‌స్పేస్ జంక్షన్, సైబర్‌టవర్. నార్త్‌సైడ్- హైటెక్‌సిటీ జంక్షన్, సైబర్ టవర్స్, దుర్గంచెరువు.

మాదాపూర్(232): ఈస్ట్‌సైడ్- కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు రోడ్డు, సిద్ధివినాయకనగర్, మాదాపూర్, పర్వత్‌నగర్, ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ. సౌత్‌సైడ్- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ, హైటెక్‌సిటీ మెట్రోస్టేషన్. వెస్ట్‌సైడ్- మెటల్ చార్మినర్, టీ-జంక్షన్. నార్త్‌సైడ్- యశోద హాస్పటల్, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు రోడ్డు.

ఇజ్జత్‌నగర్(233): ఈస్ట్‌సైట్- నోవాటెల్ రోడ్, న్యాక్ నుంచి మెటల్‌చార్మినార్ జంక్షన్ వరకు, సౌత్‌సైడ్- మెటల్ చార్మినార్ జంక్షన్ నుంచి కొత్తగూడ జంక్షన్ వరకు. వెస్ట్‌సైడ్- కొత్తగూడ జంక్షన్ నుంచి ఆర్‌టీఓ కొండాపూర్ జంక్షన్ వరకు. నార్త్‌సైడ్- ఆర్‌టీఓ కొండాపూర్ జంక్షన్ నుంచి నోవాటెల్ రోడ్ వరకు.

కొండాపూర్(234): ఈస్ట్‌సైడ్- హఫీజ్‌పేట ఫ్లైఓవర్ నుంచి ఆదిత్యహైట్స్ అపార్టమెంట్స్ జంక్షన్ వరకు. సౌత్‌సైడ్- ఆదిత్యహైట్స్ నుంచి బొటానికల్ గార్డెన్ క్యాలెట్ లేఔట్ వరకు. వెస్ట్‌సైడ్- బొటానికల్‌గార్డెన్ నుంచి హఫీజ్‌పేట గ్రామం వరకు, నార్త్‌సైడ్- హఫీజ్‌పేట గ్రామం నుంచి హఫీజ్‌పేట రైల్వేట్రాక్ వరకు.

మాతృశ్రీనగర్ (235): ఈస్ట్‌సైడ్- మియాపూర్ మెట్రోస్టేషన్ నుంచి నోవాటెల్ వరకు. సౌత్‌సైడ్- నోవాటెల్ రోడ్ నుంచి ఆర్‌టీఓ కొండాపూర్ జంక్షన్ వరకు. వెస్ట్‌సైడ్- ఆర్‌టీఓ కొండాపూర్ నుంచి ఎన్‌హెచ్-65 చందానగర్- మియాపూర్ రోడ్డు వరకు. నార్త్‌సైడ్- ఎన్‌హెచ్-65నుంచి మియాపూర్ మెట్రోస్టేషన్ వరకు.

హఫీజ్‌పేట(236): ఈస్ట్‌సైడ్- ఎన్‌హెచ్-35 నుంచి గచ్చిబౌలి-మియాపూర్ మెయిన్ రోడ్డు వరకు. సౌత్‌సైడ్- హఫీజ్‌పేట ఫ్లైఓవర్ నుంచి మదీనగూడ వరకు. వెస్ట్-సైడ్-మదీనగూడ చెరువు నుంచి మైత్రినగర్ జంక్షన్ వరకు, నార్త్‌సైడ్- మాతృశ్రీనగర్ జంక్షన్ నుంచి ఎన్‌మెచ్-65వరకు.

మదీనగూడ(237): ఈస్ట్‌సైడ్- మైత్రినగర్ జంక్షన్ నుంచి హఫీజ్‌పేట రైల్వేట్రాక్ వరకు, సౌత్‌సైడ్- రైల్వేట్రాక్ నుంచి హుడాకాలనీ చర్చివరకు. వెస్ట్‌సైడ్- హుడాకాలనీ నుంచి మంజీర రోడ్‌వరకు. నార్త్‌సైడ్- ఎన్‌హెచ్-65నుంచి మైత్రినగర్ జంక్షన్ వరకు.

చందానగర్(238): ఈస్ట్‌సైడ్- అమీన్‌పూర్ రోడ్ నుంచి చందానగర్ రైల్వేట్రాక్ వరకు, సౌత్‌సైడ్: తారానగర్- లింగంపల్లి అండర్‌పాస్‌వరకు. వెస్ట్‌సైడ్- తారానగర్-లింగంపల్లి అండర్‌పాస్ నుంచి కాకతీయనగర్ వరకు, నార్త్‌సైడ్- కాకతీయనగర్ నుంచి శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్ రోడ్డు వరకు.

దీప్తిశ్రీనగర్(239): ఈస్ట్‌సైడ్- ప్రైమరీ జేపీ స్కూల్ నుంచి మియాపూర్ కెనరీ స్కూల్‌వరకు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు. సౌత్‌సైడ్- ఎన్‌హెచ్-65నుంచి శ్రీదేవి థియేటర్ వరకు. వెస్ట్‌సైడ్- శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ రోడ్డువరకు. నార్త్‌సైడ్- అమీన్‌పూర్ రోడ్డు నుంచి మియాపూర్ జనప్రియ వెస్ట్‌సిటీ.

మియాపూర్(240): ఈస్ట్‌సైడ్- ఎస్ఎంఆర్ ప్లాజా నుంచి మియాపూర్ క్రాస్‌రోడ్ వరకు, సౌత్‌సైడ్- మియాపూర్ క్రాస్‌రోడ్ నుంచి మియాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్. వెస్ట్‌సైడ్- మియాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నుంచి మియాపూర్ జనప్రియ వెస్ట్ సిటీ రోడ్డు వరకు.

టీకేఎన్‌క్లేవ్(241): ఈస్ట్‌సైడ్- బొల్లారంరోడ్డు నుంచి ఎస్ఎంఆర్ ప్లాజా, సౌత్- మియాపూర్ జనప్రియ నుంచి హెచ్‌ఎంటీ స్వర్ణపురి కట్టమైసమ్మ ఆలయం. వెస్ట్‌సైడ్- కట్టమైసమ్మ ఆలయం నుంచి అరబిందోఫార్మ యూనిట్ 12. నార్త్‌సైడ్- అరబిందో ఫార్మా12 నుంచి బొల్లారం రోడ్డు వరకు.

మయూరినగర్(242): ఈస్ట్- ఎల్ఐజీ3 శ్రీఇషా నిలయం నుంచి మియాపూర్ మెట్రోస్టేషన్, సౌత్‌సైడ్- మియాపూర్ మెట్రో నుంచి మియాపూర్ క్రాస్‌రోడ్‌వరకు. వెస్ట్‌సైడ్- మియాపూర్ క్రాస్‌రోడ్ నుంచి బొల్లారం రోడ్డు. నార్త్‌సైడ్- బొల్లారం రోడ్డు నుంచి ఫ్యార్ఫ్యూనూర్ గ్రీన్‌హోమ్స్ వరకు.

హైదర్‌నగర్ (243): ఈస్ట్: అంబీర్‌పూర్ చెరువు ఈశాన్య బిందువు నుంచి హైదర్‌నగర్‌కు వెళుతుంది. సౌత్: వార్డు దక్షిణ సరిహద్దు అల్లూరి సీతారామ విగ్రహం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు ఎన్‌హెచ్-65 మెహిఫిల్ రెస్టారెంట్ నిజాంపేట్ ఎక్స్ రోడ్ వద్ద ముగుస్తుంది. నార్త్: వార్డు ఉత్తర సరిహద్దు ది వెస్ట్ ప్రణీత్ హ్యాప్పీ హోమ్స్ నుంచి ప్రారంభమై నిజాంపేట రోడ్డులోని అంబీర్ సరస్సు ఈశాన్య బిందువు వద్ద ముగుస్తుంది.

సాధారణ ప్రసవాలే సురక్షితం

కిమ్స్ హాస్పిటల్స్ సీఈఓ డా.అభినయ్

హైదరాబాద్ సిటీ/ రాయదుర్గం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సిజేరియన్ కంటే సాధారణ ప్రసవాలే సురక్షితమని కిమ్స్ హాస్పిటల్స్ సీఈఓ డా.అభినయ్ తెలిపారు. సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కొండాపూర్‌లోని కిమ్స్ కడల్స్ నిర్వహిస్తోన్న 'మిసెస్ మామ్ గాట్ టాలెంట్ పోటీలు మంగళవారం ముగిశాయి. 9వ సీజన్‌కు మొత్తం 220 జంటలు నమోదు చేసుకోగా, గ్రాండ్ ఫినాలెకు 57 జంటలు అర్హత సాధించారు. వారందరిని డా.అభినయ్ అభినందించారు. మాతృత్వం అనేది ఒక మధురానుభవమని, అందులోని ప్రతి దశనూ తల్లిదండ్రులిద్దరూ ఆస్వాదించాలని అన్నారు. కిమ్స్ కడల్స్ మిసెస్ మామ్ 9వ సీజన్ గ్రాండ్ ఫినాలెలో విజేతగా ఢిల్లీకి చెందిన పాయల్-



విజేతలుగా నిలిచిన జంటలు

అక్షయ్ రాథోడ్ నిలిచారు. మొదటి రన్నరప్‌గా నాగలత-అజయ్, రెండో రన్నరప్‌గా నందిని-హర్ష దంపతులు నిలిచారు. విజేతకు కిమ్స్ కడల్స్ కొండాపూర్ ఆధ్వర్యంలో ఉచితంగా డెలవరీ చేయనున్నారు. మొదటి, రెండోవ రన్నరప్ విజేతలకు బహుమతులు అందజేశారు. కిమ్స్ కడల్స్‌లో ప్రసూతి, గైనకాలజీ విభాగపు క్లినికల్ డైరెక్టర్ డా.శిల్పిరెడ్డి మాట్లాడుతూ, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడంతో పాటుగా కుటుంబ గొప్పతనాన్ని పరిచయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిసెస్ మామ్ గాట్ టాలెంట్ అనే పోటీ కూడా పెట్టారు. అందులో భాగంగా డాన్సర్, కమెడియన్, మిమిక్రి, సింగర్, ఆర్టిస్ట్, వ్లాగర్ లాంటి పోటీలు పెట్టి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.


వ్యాపారవేత్త ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన అభిమానులు, సిబ్బంది

ఘనంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు


రక్తదానం చేస్తున్న వారితో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

గచ్చిబౌలి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో ప్రముఖ వ్యాపారవేత్త లేగల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, సిబ్బంది గుల్‌మొహర్‌పార్కులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డోయిన్స్ కాలనీలోని ప్రవీణ్ కుమార్‌రెడ్డి కార్యాలయంలో బంధువులు, కుటుంబ సభ్యుల మధ్య ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కేకు కట్ చేశారు. అనంతరం లారీ అడ్డాలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా కొండాపూర్ జిల్లా ఆస్పత్రి, లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అనిరుద్‌యాదవ్, లేగల నవీన్‌రెడ్డి, పృథ్వీరెడ్డి, అతిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి: చంద్రకాంతారావు

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రకాంతారావు అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు వివేకానంద నగర్ డివిజన్ ఆర్పీ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. కమ్యూనిటీ హాల్‌లో కనీస వసతులు లేకపోవడం, భవనం దెబ్బతినడం, శుభ్రత లోపించడం వంటి సమస్యలను కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కమ్యూనిటీహాల్ పరిస్థితిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు.

24కు చేరిన డివిజన్లు

- నిజాంపేటలో 4కు పెరిగిన డివిజన్లు
- దుండిగల్ మున్సిపాలిటీలో 3, కొంపల్లిలో 2 ఏర్పాటు
- కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో 7 నుంచి 15కు పెంపు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో శివారు ప్రాంతాల విలీన ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం పాత డివిజన్‌తో పాటు కొత్తగా ఏర్పడిన డివిజన్ల(వార్డులు)ను మంగళవారం సాయంత్రం ప్రకటించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట కార్పొరేషన్‌లో 4 డివిజన్లు పెరగగా, దుండిగల్ మున్సిపాలిటీని 3 డివిజన్లుగా, కొంపల్లి మున్సిపాలిటీని 2 డివిజన్లుగా విభజించారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ప్రస్తుతం 8 డివిజన్లు ఉండగా, మరో 7 డివిజన్లు పెరిగి మొత్తం 15కు చేరాయి.

డివిజన్లలోకి వచ్చే కాలనీలు, బస్తీల వివరాలు:

నిజాంపేట డివిజన్: నిజాంపేట కమాన్, నిజాంపేట గ్రామం, అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్-2, పారిశ్రామిక వాడ, బాచుపల్లి గ్రామంలోని శ్రీచైతన్య స్వామి పోటెన్ అపార్ట్‌మెంట్స్ వరకు గల కాలనీలు ఈ డివిజన్‌లోకి వస్తాయి. అలాగే, గోకరాజు రంగరాజు కళాశాల, వికాస్ స్కూల్, గ్రీన్ హోమ్స్, ఏఆర్ అన్‌మోల్ లేఅవుట్, కోకో కోలా రోడ్డు, సాయి అనురాగ్ కాలనీ, మల్లంపేట శివారు వరకు గల ప్రాంతాలు, సాయినగర్ రోడ్డు, డీఎస్‌పీ రోడ్, శ్రీకల్ప ప్రాజెక్ట్స్, శివసాయి ఫార్చునర్ హోమ్స్ తదితర ప్రాంతాలు ఉన్నాయి.

బాచుపల్లి డివిజన్: పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ గేటు, సర్వే నెంబర్ 186, వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాల, కేవీఆర్ కాలనీ, బాచుపల్లి చౌరస్తా, మల్లంపేట శివారు ప్రాంతం, ఐటీసీ కంపెనీ, హైరైజ్ మిడోస్, ఎస్ఎస్ఆర్ ప్రైడ్ పరిసర ప్రాంతాలు.

బండారి లేఅవుట్ డివిజన్: సాయినగర్, తెలుగు యూనివర్సిటీ రోడ్డు, తేజ నిలయం, బండారి లేఅవుట్, గ్రీన్‌ఫీల్డ్, రాజీవ్ గృహకల్ప, రాజధాని స్కూల్, ఆర్ఆర్ క్లాసిక్ అపార్ట్‌మెంట్, నిజాంపేట వార్డు కార్యాలయం, శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం రోడ్డు, జెడ్పీ హైస్కూల్, ఎస్ఎల్‌జీ చౌరస్తా, నిజాంపేట రోడ్డు, సాన్వి అపార్ట్‌మెంట్స్, ప్రైమ్ క్యాస్టల్ అపార్ట్‌మెంట్స్, కాలనీలున్నాయి.

ప్రగతినగర్ డివిజన్: ఉల్లాస్ ఫ్యామిలీ రెస్టారెంట్, గండిమైసమ్మ రోడ్డు, బాచుపల్లి గ్రామ శివారు, ఎన్ఏఎన్ కన్వెన్షన్, శిల్పా ప్రైడ్, ప్రగతినగర్ లేఅవుట్ 1,2,3, ప్రగతినగర్ కమాన్ నుంచి జేఎన్‌టీయూ రోడ్డు, అంబీర్ చెరువు, లేక్ వ్యూ కాలనీ, నిజాంపేట గ్రామ శివారు, ఈశ్వర్ విల్లాస్, సర్వే నెంబర్ 233, భవ్యాస్ ఆనందం, కరూర్ వైశ్యాబ్యాంక్, శ్రీఅభయాంజనేయస్వామి బస్టాండ్, మై స్పేస్, డీఎస్‌పీ రోడ్డు, బాచుపల్లి శివారు ప్రాంతం వరకు.

నియోజకవర్గంలోని డివిజన్ల పేర్లు:
నిజాంపేట(273), బాచుపల్లి(274), బండారి లేఅవుట్ (275), ప్రగతినగర్ (276), గాజులరామారం సర్కిల్ పరిధిలో మహదేవపురం(277), గాజులరామారం(278), రొడామిస్త్రీనగర్(279), జగద్గిరి గుట్ట(280), కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో రంగారెడ్డినగర్(281), చింతల్(282), గిరినగర్(283), కుత్బుల్లాపూర్ (284), పద్మానగర్(285), సుచిత్ర(286), జీడిమెట్ల (287), కొంపల్లి మున్సిపల్‌లో కొంపల్లి(288), దూలపల్లి(289), రామిరెడ్డినగర్(290), షాపూర్‌నగర్(291), సుభాష్‌నగర్(292), సూరారం(293), దుండిగల్ మున్సిపల్ పరిధిలో బహదూర్‌పల్లి(294), బౌరంపేట(295), దుండిగల్(296)లు ఏర్పడ్డాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మొత్తం 24 డివిజన్లుగా విభజించి పరిపాలన సాగించనున్నారు.

మహదేవపురం డివిజన్: గాజులరామారం విలేజ్ రోడ్డు, హెటీ లైన్, హెచ్‌పీ గ్యాస్ గోదాము వెనుకభాగం, మహదేవపురం, సిక్‌బస్తీ, మిథిలా నగర్, ఎలీప్, ఏరోనాటికల్ నగర్, ఆక్సిజన్ పార్కు, తదితర కాలనీలు.

గాజులరామారం డివిజన్: రొడామిస్త్రీనగర్, హెచ్ఎంటీ సరిహద్దు, ఉమాదేవీనగర్, సుభాష్‌చంద్రబోస్‌నగర్,శ్రీనివాస్‌నగర్, షిర్డీహిల్స్, కైలాష్ హిల్స్, గాజులరామారం గ్రామం, ఆకృతి స్కూల్, జిల్లా పరిషత్ స్కూల్ రోడ్డు, స్పెండర్ అపార్ట్‌మెంట్స్, సర్వే నెంబర్ 79 సూరారం, తదితర ప్రాంతాలు.

రొడామిస్త్రీనగర్ డివిజన్: రొడామిస్త్రీనగర్, హెచ్ఎంటీ ఖాళీ ప్రాంతం, సుభాష్‌నగర్ బోస్‌నగర్ కొంతభాగం, మగ్దుంనగర్, శివాలయం కమాన్ కుడివైపు, పోచమ్మ ఆలయం కమాన్, అశోక మెమోరియల్ చాణక్య స్కూల్, రింగుబస్తీ, శ్రీనివాస్ నగర్, చంద్రానగర్ తదితర ప్రాంతాలు

జగద్గిరిగుట్ట డివిజన్: శ్రీపోచమ్మ ఆలయం కమాన్ రింగుబస్తీ నుంచి అంబేడ్కర్ విగ్రహం, సంజయ్‌గాంధీనగర్, జగద్గిరిగుట్ట రోడ్డు, సంజయ్‌పురికాలనీ, పైప్‌లైన్ రోడ్డు, వైఎంఎస్ ఫంక్షన్‌హాల్, ఈనాడు ఆఫీస్ తదితర కాలనీలున్నాయి.

రంగారెడ్డినగర్ డివిజన్: రంగారెడ్డినగర్, దుర్గాభవాని టెంపుల్, చెన్నారెడ్డినగర్, సంజయ్‌గాంధీనగర్ కొంతభాగం, భగత్‌సింగ్‌నగర్, ప్రణవ్ ఇంటర్నేషనల్ స్కూల్, తులిప్ అపార్ట్‌మెంట్స్ తదితర కాలనీలు.

చింతల్ డివిజన్: షాపూర్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రి నుంచి బాలానగర్ రోడ్డులోని ఐడీపీఎల్ చౌరస్తా వరకు, వైఎంఎస్ ఫంక్షన్‌హాల్ రోడ్డు, సంజయ్‌గాంధీనగర్, గాంధీనగర్, హెచ్ఎంటీ అటవీ ప్రాంతం, ఖాజా పాన్‌షాపు, ఉషాముళ్లపూడి రోడ్డు, తదితర ప్రాంతాలు.

గిరినగర్ డివిజన్: ఐడీపీఎల్ చౌరస్తా నుంచి హనుమాన్ టెంపుల్, డీ మార్టు, ఎన్టీఆర్ విగ్రహం, ఆదర్శనగర్, ఎంటీఆర్ టెక్నాలజీ, చెన్నారెడ్డినగర్, భగత్‌సింగ్‌నగర్, గిరినగర్, సంధ్య ఆస్పత్రి, ఏపీహెచ్‌బీ కాలనీ రోడ్డు వరకు.

కుత్బుల్లాపూర్ డివిజన్: వీరస్వామినగర్ రోడ్డు, బీరప్పనగర్, వెంకన్నహిల్స్ నాలా, అంబేద్కర్‌నగర్, బాహూనగర్ రోడ్డు, ఉషోదయ చౌరస్తా, తదితర కాలనీలున్నాయి.

పద్మానగర్ డివిజన్: ఎంఎన్‌రెడ్డినగర్, బ్యాంక్ కాలనీ, పద్మానగర్,



ఎన్టీఆర్‌నగర్, బాహూనగర్ కాలనీ.

సుచిత్ర డివిజన్: బ్యాంక్ కాలనీ శివారు, బీరప్పనగర్ సరిహద్దు, కుత్బుల్లాపూర్ రోడ్డు, ఎవెన్యూ కాలనీ, తదితర ప్రాంతాలు.

జీడిమెట్ల డివిజన్: జీడిమెట్ల గ్రామం, ఎన్‌సీఎల్ కాలనీ, మీనాక్షి ఎస్టేట్స్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, స్వాగత్ గ్రాండ్ హోటల్, ఫాక్స్‌సాగర్ నాలా, స్టీల్ బ్రిడ్జి తదిరత కాలనీలు

కొంపల్లి డివిజన్: కొంపల్లి గ్రామం, సాయినగర్, ఎన్‌సీఎల్ నార్త్, 44వ నెంబర్ జాతీయ రహదారి, సర్వే నెంబర్లు 56,71,100,111 తదితర ప్రాంతాలు.

దూలపల్లి డివిజన్ దూలపల్లి గ్రామం, సర్వే నెంబర్ 130, ఫాక్స్‌సాగర్ నుంచి సర్వే నెంబర్ 171, దూలపల్లి ఫారెస్ట్ ప్రాంతం, పారిశ్రామికవాడ, ప్రశాంత్‌నగర్, అయ్యప్ప కాలనీ, తిరుమల తదితర ప్రాంతాలు.

రామిరెడ్డినగర్ డివిజన్: హర్యానా ధర్మకాంటా, ఏబీసీ ఎలక్ట్రికల్స్, చార్మినార్ ఫర్నిచర్స్, ఫాక్స్‌సాగర్ చెరువు, కృష్ణకుంజ్ అపార్ట్‌మెంట్, సుచిత్ర చౌరస్తా, తిరుమల హైట్స్, సుభాష్‌నగర్, ఓంసాయి గ్లాస్ వర్క్స్, ఉషోదయ టవర్స్, దూలపల్లి క్రాస్‌రోడ్డు, లక్ష్మీగణపతి వర్క్‌షాపు.

షాపూర్‌నగర్ డివిజన్: ఉషోదయ చౌరస్తా సూరారం వైపు వెళ్లే ఎడమ వైపు భాగం, హెచ్‌ఏఎల్ కాలనీ, రొడామిస్త్రీనగర్, హెచ్‌టీ లైన్, సర్వే నెంబర్ 79, సర్వే నెంబర్ 69, శ్రీకృష్ణానగర్, సూరారం చౌరస్తా.

సుభాష్‌నగర్ డివిజన్ : రాజీవ్‌గృహకల్ప, గ్రీన్ స్పేస్ అపార్ట్‌మెంట్, సూరారం కాలనీ, సాయిబాబానగర్, హర్యానా ధర్మకాంటా వరకు.

సూరారం డివిజన్: మరాఠి బస్తీ రోడ్డు, ఎంబీ గ్రామర్ స్కూల్, సిద్ధి వినాయకనగర్, సూరారం కాలనీ ఎక్స్ రోడ్డు, జీహెచ్ఎంసీ పార్కు, శ్రీరాంనగర్, పార్కు, వీనస్ వీనస్ ఎన్‌క్లేవ్ తదితర కాలనీలు.

బహదూర్‌పల్లి డివిజన్: దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్ కళాశాల నుంచి గండిమైసమ్మ మేడ్చల్ రోడ్డు, సర్వే నెంబర్ 118, 120, డీపోచంపల్లి, బహదూర్ పల్లి గ్రామం, గ్రీన్‌హిల్స్, కాకతీయనగర్ కాలనీలతో పాటు మరి కొన్ని ప్రాంతాలు.

బౌరంపేట డివిజన్: గండిమైసమ్మ ఎక్స్‌రోడ్డు, సతీష్ సొసైటీ, వర్టెక్స్ విల్లాస్, బౌరంపేట గ్రామం, శంభీపూర్, మల్లంపేట్, ఎస్‌బీఐ కాలనీ, సున్నం చెరువు, మాదాసు రాంచందర్ కాలనీ, ప్రణీత్ కాలనీ.

కేజీ గంజాయి స్వాధీనం: విక్రేత అరెస్టు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద ఒక కేజీ ఐదు గ్రాముల ఎండు గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చే సుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ నర్సింహారెడ్డి తెలిపిన వివరా లు ప్రకారం.. షాపూర్‌నగర్‌లో ఉంటున్న అమరేష్ (24) మహారాష్ట్రలోని పల్లి నుంచి గంజాయిని తీసుకొచ్చి ఇంట్లో నిల్వ ఉంచి, విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి ఇంటిపై మంగళవారం దాడి చేశారు. ఒక కేజీ ఐదు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కోసం కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ కార్యాలయంలో నిందితుడు అమరేష్‌ను అప్పగించారు.

ఆటో ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆటో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి సర్కిల్ పరిధిలోని రైల్వేస్టేషన్ నుంచి మెయిన్ రోడ్డు వైపుగా నడుచుకుంటూ వస్తున్న సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తిని వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఆటో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు స్థానికులు ఇచ్చిన సమాచారంతో పేట్‌బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతిని వివరాల కోసం ఆరా తీయగా ఎలాంటి వివరాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఒంటిపై యాష్ కలర్ రెయిన్ కోటు, తెలుపు రంగు చొక్కా, బూడిద రంగు ఫ్యాంట్ ధరించి ఉన్నాడని, వివరాలు తెలిస్తే 9490617229 ,8712663248 నెంబర్లను సంప్రదించాలన్నారు

'సుచిత్ర'లోని వివాదాస్పద భూమిలో సర్వే

- భారీ బందోబస్తుతో నిర్వహించిన రెవెన్యూ అధికారులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర సమీపంలో గల సర్వే నెంబర్లు 82, 83లో గల వివాదాస్పద స్థలంలో మంగళవారం ఉదయం కోర్టు ఆదేశాలతో సర్వే నిర్వహించారు. ఆ భూమిని సర్వే చేసేందుకు సుచిత్ర నుంచి బౌద్ధనగర్‌కు వెళ్లే దారిలో రెండు వైపులా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేయడంతో ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్వే నెంబర్లు 82, 83లో గల ఈ భూమిపై మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలు, శ్రీనివాస్‌రెడ్డిల మధ్య కొంత కాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ స్థలాన్ని కోర్టు ఆదేశాలతో సర్వే చేపట్టేందుకు ముందే ఆ స్థలంలో పని చేస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిల సిబ్బందిని పోలీసులు బయటకు పంపించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తమ అనుచర గణంతో లోపలికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి ఒక్కరినే లోపలికి పంపించడంతో తమ లాయర్‌ను కూడా పంపించాలని ఆయన పట్టుపట్టడంతో వాగ్వాదం జరిగింది. పోలీసులు రాజశేఖర్‌రెడ్డికి నచ్చజెప్పి లోపలికి పంపించారు. మేడ్చల్ జిల్లా ఆర్డీఓ శ్యామ్ ప్రసాద్, కుత్బుల్లాపూర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు ఆ స్థలంలో సర్వే చేశారు. పేట్‌బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి ఆధ్వర్యంలో శామీర్‌పేట్, పేట్‌బషీరాబాద్ సీఐలు శ్రీనాథ్, విజయ్‌వర్ధన్ 40 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

చెట్టు తీగల తొలగింపు

'పొంచి ఉన్న విద్యుత్ ముప్పు' అనే శీర్షికన ఈ నెల 6న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్‌లోని పైప్‌లైన్ రోడ్డులోని విద్యుత్ స్తంభానికి అల్లుకుపోయిన చెట్టు తీగలను సిబ్బంది తొలగించారు.



- (పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

జల్సాల కోసం చోరీలు: ఇద్దరి అరెస్ట్

జీడిమెట్ల,డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను బాలానగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ. రూ.4.27లక్షల విలువైన నగదు, గ్లామర్ బైక్, వాచ్, రెండు సెల్ ఫోన్లు, ఎంజీ కారు తాళాలు, 2 ఇనుప రాడ్లు స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ కె.సురేష్‌కుమార్, ఏసీపీ నరేషరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా, అప్పికట్ల గ్రామానికి చెందిన గోనిగుంట వంశీకృష్ణ(32) జగద్గిరిగుట్ట ఆల్విన్‌కాలనీలో నివాసముంటూ క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పశ్చిమగోదావరి జిల్లా, వట్లూరుకు చెందిన మట్ట భరత్‌రాజీవ్‌గాంధీ అలియాస్ భరత్(23) ఆల్విన్‌కాలనీలో ఉంటూ బైక్‌మెకానిక్‌గా పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటుపడ్డ వీరిద్దరూ తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనాలు చేస్తున్నారు. ఈనెల 1వ తేదీన బాలానగర్‌లోని లిఫ్ట్‌ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది రూ. 4లక్షలు బీరువాలో పెట్టి తాళం వేసి వెళ్లగా, ఉదయానికి కనిపించలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు వంశీకృష్ణ, భరత్ ఈ చోరీకి పాల్పడినట్టు గుర్తించి అరెస్టు చేశారు.